ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 1 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 15 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు

## చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం.. దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం

## నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు: సీఎం రేవంత్ రెడ్డి

### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

### అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.


దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం : పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం : సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేడ్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు ..మిగతా 2లో

# రైతుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కృషి

### అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు

### రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం

### విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని ..మిగతా 2లో



# ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

2లో..

### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కెటిఆర్

### అమెరికా-ఇరాన్ సంక్షోభం...

# చమురు మార్కెట్‌లో కల్లోలం

## భారత్‌పైనా ప్రభావం!

### ఇరాన్ పోర్టులను దిగ్బంధించిన అమెరికా సైన్యం

### ప్రపంచ మార్కెట్‌కు రోజుకు 20 లక్షల బ్యారెళ్ల చమురుకు కోత

### భారత్ ఎల్‌పీజీ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం

### ప్రత్యామ్నాయ మార్గాల్లో సౌదీ అరేబియా చమురు ఎగుమతులు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయంగా చమురు మార్కెట్‌లో తీవ్ర సంక్షోభం నెలకొంది. అమెరికా సైన్యం ఇరాన్‌కు చెందిన ఓడరేవులను దిగ్బంధించడంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ చర్యతో ఇరాన్ నుంచి రోజుకు సుమారు 20 లక్షల బ్యారెళ్ల చమురు ఎగుమతులు నిలిచిపోనున్నాయని, ఫలితంగా ప్రపంచ మార్కెట్‌లో సరఫరా తగ్గి పెట్రోలియం ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ నోమురా వెల్లడించిన వివరాల ప్రకారం అమెరికా చర్యల ప్రభావం భారత్‌పైనా తీవ్రంగా పడనుంది. ముఖ్యంగా హార్మూజ్ జలసంధిని పూర్తిగా దిగ్బంధిస్తే, భారత్‌కు వచ్చే ఎల్‌పీజీ సరఫరాకు అంతరాయం కలగవచ్చు. గత నెలలోనే భారత్‌కు చెందిన ఎనిమిది ఎల్‌పీజీ ట్యాంకర్లు ఈ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించాయని నోమురా విశ్లేషకుడు బినీత్ బంకా తెలిపారు. మరోవైపు హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు ఏ నౌక కూడా ..మిగతా 2లో



### బిహార్ ముఖ్యమంత్రిగా

# సమ్రాట్ చౌధరీ

### బీజేపీ తొలి సీఎంగా రికార్డ్

### నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

బిహార్‌లో కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ పేరు ఖరారైంది. ప్రస్తుత ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయడంతో, బీజేపీ తన బలాన్ని నిరూపించుకుంటూ రాష్ట్ర పగ్గాలను చేపట్ట బోతోంది. శాసనసభాపక్ష సమావేశంలో, సమ్రాట్ చౌధరీ తమ నాయకుడిగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్‌లో ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా సమాచారం. దీంతో బిహార్‌లో సమ్రాట్ శకం మొదలుకానుంది. 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్‌లో ఎన్‌డీఏకు 202 మంది సభ్యుల బలం ఉండగా, అందులో 89 మంది ఎమ్మెల్యేలతో ..మిగతా 2లో

# బిహార్ ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ

మొదటి పేజీ తరువాయి...

బీజేపీ అతిపెద్ద పార్టీగా కొనసాగుతోంది. నీతీశ్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో పట్నాలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. అందులో సమ్రాట్ చౌధరీ పేరును శాసనసభా పక్ష నేతగా మరో డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా ప్రతిపాదించారు. దీంతో ఎమ్మెల్యేలు అందరూ సమ్రాట్ చౌధరీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాసనసభ పక్ష సమావేశం అనంతరం సమ్రాట్ మీడియాతో మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడానికే బీజేపీ తనకు ఈ అవకాశం ఇచ్చిందని తెలిపారు. సుమారు 30 ఏళ్లుగా రాజకీయ కార్యకర్తగా పని చేస్తున్నారని, కానీ ఇంతకుముందు తనకు ఎలాంటి సిద్ధాంతం లేదని, 2015 నుంచే బీజేపీ కోసం పనిచేస్తున్నాని గుర్తుచేశారు. నీతీశ్ కుమార్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎలా నడపాలి, బిహార్‌లో సుపరిపాలన ఎలా నెలకొల్పాలి, ప్రజాస్వామ్యానికి ఏది మంచిదనే అన్ని చెప్పారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ వికసిత భారత్ దార్శనికత, నీతీశ్ కుమార్ సుసంపన్నమైన బిహార్‌ను ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

**'బిహార్ ప్రజలకు సేవ చేసేందుకు ఓ అవకాశం'**

నూతన సీఎంగా ఎన్నికైన అనంతరం సమ్రాట్ చౌధరీ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 'బీజేపీ నాయకుడిగా బాధ్యతను అప్పగించి, నాపై విశ్వాసం ఉంచినందుకు పార్టీ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇది నాకు కేవలం ఒక పదవి మాత్రమే కాదు. బిహార్ ప్రజలకు సేవ చేసేందుకు, వారి నమ్మకాన్ని, కలలను సాకారం చేసేందుకు లభించిన ఒక పవిత్రమైన అవకాశం. సంపూర్ణ అంకితభావం, నిబద్ధత చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరి అంచనాలకు అనుగుణంగా నడుచుకుంటానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. ప్రధాని మోదీ, నాయకత్వంలోనూ, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ గారి మార్గదర్శకత్వంలోనూ బిహార్‌ను అభివృద్ధి, సుపరిపాలన సంపన్నతలో కొత్త శిఖరాలకు చేర్చడానికి నేను నిరంతరం కట్టుబడి ఉంటాను. మీ ఆప్యాయత, ఆశీస్సులు, సహకారమే నా అత్యంత గొప్ప బలం' అని సమ్రాట్ చౌధరీ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

**సమ్రాట్ రాజకీయ ప్రస్థానం**

బిహార్ రాజకీయాల్లో అత్యంత కీలక నేతగా ఎదిగిన నాయకుడు సమ్రాట్ చౌధరీ. కుష్వాహా సామాజికవర్గానికి చెందిన బలమైన నాయకుడిగా, బీజేపీకి ఓబీసీ ముఖచిత్రంగా ఆయన గుర్తింపు పొందారు. ఆయన తండ్రి శకుని చౌధరీ ఏడుసార్లు ఎమ్మెల్యే, ఎంపీగా పని చేశారు. తల్లి పార్వతీ దేవి తారాపూర్ నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. 57 సంవత్సరాల సమ్రాట్ చౌధరీ సామాన్య కార్యకర్త నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. రెండుసార్లు ఎమ్మెల్సీగా గెలిచిన సమ్రాట్ చౌధరీ, అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం ఐదు సార్లు పోటీ చేయగా మూడు సార్లు విజయం సాధించారు. ప్రస్తుతం తారాపూర్ నియోజకవర్గానికి బీజేపీ ఎమ్మెల్యేగా ప్రాతనిథ్యం వహిస్తున్నారు.

**మూడు ప్రధాన పార్టీల్లో కీలక బాధ్యతలు**

రాజకీయ జీవితంలో సమ్రాట్ చౌధరీ మూడు ప్రధాన పార్టీల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. లాలూప్రసాద్ యాదవ్‌కు చెందిన ఆర్‌జేడీలో 1990లలో సమ్రాట్ రాజకీయ జీవితం ప్రారంభించారు. 1999లో రబ్రీ దేవి ప్రభుత్వంలో అతితక్కువ వయస్సులో వ్యవసాయ మంత్రిగా పనిచేశారు. అయితే వయస్సుకు సంబంధించి చెలరేగిన వివాదాల కారణంగా ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. 2014లో జేడీయూలో చేరిన సమ్రాట్, ఆ పార్టీలో చీలిక తెచ్చి తిరుగుబాటు నేతగా నిలిచారు. తర్వాత 2018లో కాషాయ కండువా కప్పుకున్న ఆయన, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, 2023లో రాష్ట్ర అధ్యక్షుడిగా సైతం బాధ్యతలు నిర్వహించారు. 2021--22లో నీతీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డీయే ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2025 ఎన్నికల తర్వాత మరోసారి ఉపముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన సమ్రాట్, హోంశాఖ వ్యవహారాలను సైతం చక్కబెట్టారు.



## జలమండలిలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

జలమండలిలో అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జలమండలి ఎస్సీడ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జలమండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈడీ సంతోష్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నీటి వనరుల ప్రాధాన్యాన్ని ఎంతో ముందుగానే గుర్తించిన మహనీయుడు అని, దేశ అభివృద్ధికి నీరు ఒక కీలక వనరని ఆయన స్పష్టంగా చెప్పారు. నేటి నేషనల్ వాటర్ కమిషన్ వంటి సంస్థల ఆలోచనలకు ఆయన దూరదృష్టి ప్రేరణగా నిలుస్తోంది. అలాగే నీటి వనరులను కొన్ని ప్రాంతాలకు, కొన్ని వర్గాలకే పరిమితం చేయకుండా, జాతీయ సంపదగా భావించి దేశంలోని అన్ని ప్రాంతాలకు, సమాజంలోని అన్ని వర్గాలకు శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా నీటి వినియోగం జరగాలని అంబేడ్కర్ కోరుకున్నారని అన్నారు. అందుకే జలమండలిలో పని చేసే ప్రతి ఒక్కరూ నీటి పరిరక్షణ, సమాన పంపిణీ, సమర్థ వినియోగం కోసం పాటుపడాలని కోరారు. పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను అందించారని పేర్కొన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంబేడ్కర్ విలువలను ఆచరణలో పెట్టాలని, ప్రజలకు న్యాయం చేయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు. సమాన హక్కులు, విద్య, స్వాభిమానానికి భారతరత్న ప్రాముఖ్యత ఇచ్చారని, ఆయన ఆలోచనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. భారతరత్న జయంతి ఉత్సవ కమిటీ సమన్వయకర్త సీజీఎం సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎంలు ప్రభు, నాగేందర్, జీఎంలు హరి శంకర్, జలమండలి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ల నాయకులు భూమయ్య, జి.సత్యనారాయణ, శంకర్ ప్రకాష్, బీఆర్ శ్రీనివాస్, నర్సింగ్ రావు, అశోక్, లక్ష్మినారాయణ, ఎల్లమయ్య, కార్మిక సంఘాల నాయకులు మొగుళ్ళ రాజిరెడ్డి, రాజ్ రెడ్డి, ఇతర నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కృషి

మొదటి పేజీ తరువాయి...

పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## పపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (విశాల తెలంగాణ):**

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**పటాన్ చెరు , ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):**



దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని మంగళవారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీ రాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి...

నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.

దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర : కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేడ్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

"గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం. వెనుక నుంచి గోతులు తవ్వేవారిని మీరే ఏదో ఒకటి చేయకపోతే నష్టం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోంది"– రేవంత్ రెడ్డి, సీఎం

లోక్‌సభ సీట్ల పెంపు 50 % జనాభా, 50 % ఆర్థిక వృద్ధి ప్రాతిపదికన జరగాలి : రేవంత్ రెడ్డి


## అమెరికా-ఇరాన్ సంక్షోభం... చమురు మార్కెట్‌లో కల్లోలం

మొదటి పేజీ తరువాయి...

ఇరాన్‌కు రుసుము (టోల్) చెల్లించరాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.

**విఫలమైన శాంతి చర్చలు.. 107 డాలర్లకు చేరిన బ్రెంట్ క్రూడ్**

ఈ సంక్షోభ నివారణకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. దీంతో సోమవారం బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 107 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరింది. అయితే, మళ్లీ చర్చలు జరగవచ్చన్న ఆశలతో మంగళవారం నాడు క్రూడ్ ధర 100 డాలర్ల దిగువకు చేరింది. చర్చలు విఫలమవడంతో చమురు ధరలపై యుద్ధ భయాల ప్రభావం మరింత పెరగవచ్చని నోమురా అంచనా వేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో సౌదీ అరేబియా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. హర్మూజ్ జలసంధిని తప్పించుకుని, ఎర్ర సముద్రంలోకి తెరుచుకునే తన ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్ ద్వారా చమురు రవాణా సామర్థ్యాన్ని రోజుకు 7 మిలియన్ బ్యారెళ్లకు పెంచుకుంది. దీని ద్వారా మార్చిలో 4.4 మిలియన్ బ్యారెళ్ల ఎగుమతి చేసిన సౌదీ, భవిష్యత్తులో రోజుకు 5 మిలియన్ బ్యారెళ్ల వరకు ఎగుమతి చేసే అవకాశం ఉందని నోమురా పేర్కొంది. ఆశ్చర్యకరంగా ఈ యుద్ధ వాతావరణం ఇరాన్‌కు ఆర్థికంగా లాభం చేకూర్చినట్లు తెలుస్తోంది. మార్చిలో ఇరాన్ చమురు ఆదాయాలు గతేడాదితో పోలిస్తే 36 శాతం పెరిగి 5.7 బిలియన్ డాలర్లకు చేరాయని బంకా అంచనా వేశారు. ఎగుమతులు తగ్గినా, ధరలు పెరగడంతో ఇరాన్ ఆదాయం గణనీయంగా పెరిగింది.'



## సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్

**కలెక్టర్ నారాయణరెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని, ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని, ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



అంబేద్కర్ జయంతి వేడుకలలో మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి



అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న శాసన మండలి మాజీ చైర్మన్ కె స్వామి గౌడ్

**బుద్వేల్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ నేటికి దేశానికి దిక్సూచి లాంటివారని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆయన చూపిన ఆర్థిక, రాజకీయ, పరిపాలన, న్యాయ, జల విధానాలే నేటికి అమలౌతున్నాయన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ బాబు జగ్జీవన్రాం, బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ విశ్రాంత ఎస్ఐ దాసరి రమేశ్, కో చైర్మన్ నందిగామ నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి మంగలారం శ్రీనివాస్, కోశాధికారి పలుగుచెరువు మహేందర్ల ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆనాడే ఇంగ్లాండ్, అమెరికా దేశాలకు వెళ్లి రెండు పీహెచ్ఎ లు పూర్తి చేసిన గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. ఆసియా ఖండంలోనే ఎక్కువ చదువుకున్న వ్యక్తిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు పేరుందన్నారు. అంబేద్కర్ అంటే సామాజిక న్యాయం, రిజర్వేషన్లు ఇచ్చిన వ్యక్తిగానే అందరికి తెలుసునని, అయి తే అంబేద్కర్ దేశానికి దిశ దశ చూపిన గొప్ప ఆర్థికవేత్త అని, అదే సమయంలో ఆయన అనేక సం స్థలలను పరిచయం చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. అంబేద్కర్ ను దేశ ప్రజలు మరిచిపోవాలని ఆనాడు ఉన్న నాయకులు కుట్రలు చేశారని, అయితే నేడు ఆయన విగ్రహాలు ప్రతి బస్తీలో, గ్రామంలో దేశ వ్యాప్తంగా ఉన్నాయని, ఆయనను ఎల్లప్పుడు ప్రజలు గుర్తు చేసుకుని స్మరించుకుంటున్నారన్నారు.

**దేశ ప్రజలకు సమానత్వాన్ని చాటిన మహనీయులు అంబేద్కర్. : దేశాల భూపాల్**

కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ, దేశ



అంబేద్కర్ జయంతి సభలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

ప్రజలకు సమానత్వాన్ని చాటిన మహనీయులు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అన్నారు. దేశంలోని పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. మహిళలకు మెటర్నిటీ సౌకర్యాలు, కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలు కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. మానవునికి మార్గదర్శకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.

**సమాజంలో ఉన్న అసమానతలను పారద్రోలడానికి పోరాడిన మహనీయుడు అంబేద్కర్: కార్తీక్ రెడ్డి**

కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అసమానతలను పారద్రోలడానికి పోరాడిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. నేడు సమాజంలో వింతపోకడలు కనిపిస్తున్నాయన్నారు. గతంలో మీరు ఎం టోళ్లు అని

సంబోదించేవారని, నేడు ఎంతటోళ్లు అని ఆరా తీస్తున్నారన్నారు. డబ్బులు ఉన్నవారికే సమాజంలో గుర్తిం పు ఇస్తున్నారని, రాజకీయాలలో కూడా డబ్బులు ఉన్న వారికే సీట్లు ఇస్తున్నారన్నారు. అలా కాకుండ గౌరవాన్ని వ్యక్తికి ఇవ్వాలన్నారు. సమాజానికి ఎవరు ఉపయోగపడుతున్నారో. వారికి అవకాశాలు ఇవ్వాలని సూచించారు. రాజేంద్రనగర్ లో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలు ప్రభుత్వ నిధులతో అధికారికంగా జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనే రాజేంద్రనగర్ ఆదర్శంగా నిలిచిందన్నారు.

**దళితులను గత పాలకులు ఓటు బ్యాంకు గానే చూశారు : తోకల శ్రీనివాస్ రెడ్డి**

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దళితులను పాలకులు చాలా కాలంగా ఓటు బ్యాంకు గానే చూస్తు వచ్చారన్నారు. ప్రధానిగా నరేంద్రమోడీ వచ్చాక దళితులకు మేలు కలిగే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**రాజేంద్రనగర్ లో మహనీయుల పేరిట భవనాన్ని నిర్మించి ఇవ్వాలి : మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ**

రాజేంద్రనగర్ లో మహనీయుల పేరిట భవనాన్ని నిర్మించి ఇవ్వాలని జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి, నాయకులు ఏ కార్తీకరెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ప్రతి యేటా నిర్వహించుకోవడానికి ఒక భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు వై.శ్రీధర్, పి. జీవన్ దాస్, పలుగుచెరువు మహేశ్, కె ఎస్ దయానంద్, కొలన్ సు భాష్ రెడ్డి, డాక్టర్ వి శ్రీరాములు, కనకమామిడి జంగయ్య, ఎం ఎ నయీమ్, ఎడ్లకాడి సూర్యం. గుమ్మడి కుమార్, ఎర్రోళ్ల యాదయ్య, బండ రాజేశ్ యాదవ్, ఆక్కెం రాఘవేందర్ యాదవ్, పోతురాజు యాదయ్య, గుంటి సురేశ్, క్యాసారం శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి

## బాబు జగ్జీవన్ రాం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అత్యవసర నిధికి రూ. 91వేలు

**బుద్వేల్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్గీవన్ రామ్ , భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అత్యవసర నిధికి రూ. 91వేలు వసూలు అయ్యాయి. మంగళవారం రాజేంద్రనగర్ లో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ఈ అంశాన్ని పీసీపీ ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి ప్రతిపాదించి రూ.5వేలను ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేశ్ కు అం దజేశారు. ఆమె తన ప్రసంగంలో ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్ లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం, భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తు వస్తున్నామని, ఈ సంవత్సరం నుంచి బాబు జగ్జీవన్రాం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అత్యవసర నిధి ని వసూలు చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అని సూచించారు. దానికి స్పందిం చిన బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి ఏ కార్తీన్రెడ్డి తన వంతు సహాయంగా రూ.50వేలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఆర్టీఐ కమిషనర్ దేశాల భూపాల్ తన వంతుగా రూ.21 వేలు ఇసా నన్నారు. దళిత నాయకులు తలారి అశోక్ రూ.5వేలు ఇచ్చారు. డాక్టర్ ఎస్ అమరేందర్ రూ. 10 వేలు అందజేశారు.



రాజేంద్రనగర్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి, , సందీప్ ముదిరాజ్

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మేకల వనితా రెడ్డి

**బుద్వేల్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

బోధించు సమీకరించూ పోరాడు అని చెప్పిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని నేటి యువత ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితా రెడ్డి అన్నారు బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలసి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. విద్యా ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చున్నారు. ఆ కాలంలోనే అంబేద్కర్ గొప్పగా చదువుకున్నారని, అందుకే ఆయన ప్రపంచ మేధావి అయ్యారని తెలిపారు. నేడు అంబేద్కర్ ను ప్రపంచ దేశాలలో ఆరాధిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సందీప్ ముదిరాజ్, గుడిసె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన డిపో మేనేజర్ కృష్ణారెడ్డి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ బస్ డిపోలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి వేడుకలను నిర్వహించారు. మంగళవారం డిపోలో జరిగిన డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లోడిఎం కృష్ణారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. నీలిమ, ఎస్.టి.ఐ. సుశీల, సూపరింటెండెంట్ శేఖర్ రెడ్డి, కంట్రోలర్ ఎం.హెచ్. అలీ, ఎస్సీ ఎస్టీ సంఘం కార్యదర్శి కృష్ణ, సలహాదారు చంద్రయ్య, సభ్యులు అగ్రయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి

**నార్సింగి,ఏప్రిల్14(ప్రభాత ఉదయం)**

అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్,లు అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళిఅర్పించారు.నివాళులర్పించిన వారిలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్,నార్సింగి మున్సిపల్ మాజీచైర్మన్,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





హిమాయత్ సాగర్ ఔటర్ రింగు రోడ్డులో ద్వి చక్ర వాహనాలపై తిరుగుతున్న వారిని పట్టుకుని ఫైన్ వేసిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు

## ఔటర్ రింగురోడ్డులో ద్విచక్ర వాహనాలతో ప్రయాణించిన ఇద్దరికి జరిమానలు

**బుద్వేల్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 11, 14వ తేదీలలో హిమాయత్ సాగర్ ఔటర్ రింగు రోడ్డులో బైక్ పై ప్రయాణం చేస్తున్న ఇద్దరు యువకులను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని జరిమాన విధించారు. ఔటర్ రింగ్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు ప్రవేశం లేదని తెలిసిన గూగూల్ మ్యాప్ లో లోకేషన్ పెట్టుకుని రాజేంద్రనగర్ ఎక్జిట్ 17 వద్ద బారికేడ్లు లేనందున ఔటర్ రింగ్ రోడ్డు పైకి వెళ్లగా టోల్ ప్లాజా వద్ద ఉన్న వారు వారించారు. అయినా వారు వినకుండ వెళ్లడంతో రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు వారిరువురు శివరాజ్, తేజేశ్వర్ రావు లను పట్టుకుని జరిమాన విధిం చారు. మొదటి సారి తప్పు చేయడంతో మందలించి వదిలిపెట్టారు. ద్విచక్ర వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డుపై నడపవద్దని పోలీసులు సూచించారు. గూగుల్ మ్యాప్ పెట్టుకున్నప్పుడు ద్విచక్రవాహనం అని పెట్టుకుంటే మంచిదన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం







### బీఆర్ఎస్ నాయకులు పి.కార్తీక్ రెడ్డి,ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,ఏప్రిల్14(ప్రభాతఉదయం)**

అంటరానితనం,కులవివక్షకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పి.కార్తీక్ రెడ్డి,ఎస్.వెంకటేష్, లు అన్నారు.జై బీమ్ జై రామ్ ఉత్సవల కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్,ఎర్రగూడ,కాటేదాన్ డివిజన్,పలు ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..సమాజంలోని అసమానతలను తొలగించి,అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ సమాజంలోసమానత్వం,న్యాయం,స్వేచ్ఛ కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులు కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కులవివక్ష నిర్మూలన కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.కాటేదన్ డివిజన్ పరిధిలోనీ దళిత బస్తీలో జగదీష్ ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,కొంపల్లి జగదీష్,సింహాద్రి,జె సునీల్,అశోక్ కుమార్,వెంకటరమణ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...బాబాసాహెబ్ చూపిన బాటలో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై బీమ్ జై రామ్ ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కోయిల జీవన్ దాస్,అధ్యక్షులు దాసరి రమేష్,వైస్ ఛైర్మెన్ నందిగామ నర్సింహ,కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్,కోశాధికారి పలుగుచెరువుమహేందర్,ఉప కోశాధికారి ఎడ్లకాడి చంద్రశేఖర్,దేశాల భూపాల్,అర్చన జైప్రకాష్,సుభాష్ రెడ్డి,సదాలక్ష్మి,ధర్మారెడ్డి,శ్రీరామ్ రెడ్డి,చిత్తారి,నరేందర్,నరేష్ యాదవ్,గుమ్మడి కుమార్,శీలం తిరుపతి రెడ్డి,యాదయ్య,జహీర్ ఖాన్,అక్కెం రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్,ఎడ్లకాడి సూర్యం,చిరంజీవి,కృష్ణ ముదిరాజ్,రవీందర్ యాదవ్,నరేష్,స్థానిక వివిధ పార్టీనాయకులు,కార్యకర్తలు,అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):**

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో (చౌరస్తా)లో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ ఘనమైన జీవిత చరిత్ర కలిగిన వ్యక్తి అని, దేశంలో ఉన్నతమైన జ్ఞానయోధుడని అన్నారు. దేశ అభ్యున్నతికి ఆయన నిదర్శనం అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం విలువల గొప్పతనాన్ని వెలకట్టలేనివన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల పరిరక్షణకు హక్కులను కల్పించారని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన విలువలను ప్రతి ఒక్కరు అనుసరించాలని పేర్కొన్నారు. దేశ పురోగతి, అభివృద్ధికి కీలకమైన సూచనలను రాజ్యాంగంలో రచించారని తెలిపారు. ఆయన నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టంతో పాటు పట్టుదల, దృఢ సంకల్పంతో ఉన్నత విద్యలను అభ్యసించి, గొప్ప స్థాయికి ఎదిగారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని హక్కులకు అనుగుణంగా మెలగాలని, రాజ్యాంగంలోని చట్టాలు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్రను పోషించారన్నారు. ఈ క్రమంలో ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని తెలిపారు. ఈ క్రమంలో జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం అంబేద్కర్ చేసిన కృషి అపూర్వమని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ నిరంతరం పోరాడారని, యువత అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని విద్యా,



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, డిసిపి



సహా పంక్తి భోజనం చేస్తున్న డిసిపి, అదనపు కలెక్టర్, ఏసిపి

సామాజిక రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి చదువుతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, అలాగే అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను ప్రశ్నించేతత్వం కలగడంతో పాటు ఉన్నత పదవులను అధిరోహించవచ్చని, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, టూ వీల్లర్స్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అలాగే ఫోర్ వీల్లర్స్ నడిపే వారందురూ సీట్ బెల్టును ధరించాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి, వాహనాలు నడపడం నేరమని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టాలని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే నేటి ఆధునిక యుగంలో సైబర్ క్రైమ్ నేరాలు పెరుగుతున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సెల్ ఫోన్లో ఇతరుల నుంచి వచ్చే వాట్సాప్ మెసేజ్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. క్రైమ్ జరిగిన 24 గంటల్లో పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అందరి సహకారంతో డ్రగ్స్ రహిత జిల్లాను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తదనంతరం డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గద్దర కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, ఎసిపి పండరి చేతన్ నితిన్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులముల సంఘాల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు బోట్ల శేఖర్, డా. సుగుణాకర్ రాజు, డా. రాజమౌళి, డా. మాచర్ల, డా. కృష్ణ, బిక్షపతి, డా. రంజిత్, గద్దల నరసింహారావు, మేడ శ్రీనివాస్, పరనాది వెంకటస్వామి, అడ్వకేట్ సాదిక్ అలీ, వాంకుడు అనిత, నీర్మల రాములు, మల్లిగారి రాజు, మల్లిగారి మధు, కన్నారపు ఉపేందర్, జెర్రిపోతుల కుమార్, రాగల్ల ఉపేందర్, ఉడుగుల సాగర్, గిరిమల్లె రాజు, గువ్వల రవి, గజ్వేలి ప్రతాప్, తిప్పారపు విజయ్, నక్క సురేష్, సుద్దాల కుమారస్వామి, డాక్టర్స్ వంశీ, బాలాజీ, రంజిత్, ఉత్సవాల కమిటీ ఉపాధ్యక్షుడు జేరిపోతుల ఉపేందర్ , విజయ్, రామేశ్వరచారి, నంది అవార్డ్ గ్రహిత సురేందర్, సదానందం, గద్దల నర్సింగరావు, రాజేందర్ నాయక్, యాకూబ్, జమాల్ షరీఫ్, అమృత, నర్సయ్య, వార్డు కౌన్సిలర్లు పానుగంటి సువార్త ప్రవీణ్, ఉడుగుల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి**

**ఖాజిపల్లి, ఎస్సి కాలనీ, బీసీ కాలనీ'లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు, రక్తదాన శిబిరం**

**పటాన్ చెరు , ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):**

అంబేద్కర్ ఆశయాలు ఆచరణీయం అని,ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఖాజిపల్లి, బొల్లారం డివిజన్లోని ఎస్సి కాలనీ, బీసీ కాలనీ'లో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి'తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చంద్రారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ రవీందర్ రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నర్సింహా, వాహబ్, నవీన్, అశోక్, రవుఫ్, మహేందర్, బొల్లారం డివిజన్ మాజీ కౌన్సిలర్స్ గోపాలమ్మ, నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, రాజగోపాల్, మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు, బషీర్, చంద్రారెడ్డి, శంకర్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, ఇమ్రాన్, కుమార్, విశ్వనాథ్, నాని, బీరప్ప, యువజన నాయకులు ప్రవీణ్, శైలేష్, నవీన్, యూత్ అసోసియేషన్ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పర్ పల్లిలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్,ఏప్రిల్14(ప్రభాత ఉదయం)**

జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,పలుగుచెరువు మహేష్,అనుముల జాన్ పాల్,అధ్యక్షులు సన్న జగన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.





# మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్14(ప్రభాత ఉదయం)**



మృతి చెందిన కార్మికుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలో శాస్త్రి పురం దానమ్మ జోపిడి ప్రాంతంలో పరమేశ్వరి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లో 15సంవత్సరాల నుండి పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్నపి.బాలమణి(50) ఆకస్మాత్తుగామరణించారు. మరణించిన కార్మికురాలీ విషయం తెలుసుకున్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. మరణించిన కార్మికురాలి కుటుంబానికి దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని,మరణించిన కార్మికురాలి కుటుంబానికి అండగా నిలువాలని కోరారు. అంతేకాకుండా వనంపల్లి జైపాల్ రెడ్డి,శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ) లు విక్రమ్,శ్రీకాంత్,వెంకటేష్,రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్,సాయిలు,రాజు,పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వారి గ్రామం పెద్ద షాపూర్ కు వెళ్లి ఆమె కుమార్తెకు రూ.20వేలు దాన సంస్కారాల ఖర్చుల నిమిత్తం అందజేశారు. అనంతరం బాలమణి ప్రార్థివ దేవానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకుశాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని చెప్పారు. దహన సంస్కారాలు పూర్తి అయిన తర్వాత వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం పెట్టిస్తామని కుటుంబం సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు.





పూల మాల వేస్తున్న జిల్లా కలెక్టర్, డీసీపీ

# అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం: కలెక్టర్ పిలుపు

**ఘనంగా డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం):**


భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి మునిసిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి పూలమాల వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఏసిపి పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరాం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు కూడా డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గద్దర కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు డా. సుగుణాకర్ రాజు, డా. రాజమౌళి, డాక్టర్ మాచర్ల బిక్షపతి, గద్దల నరసింహారావు, మేడ శ్రీనివాస్, వెంకటస్వామి, అడ్వకేట్స్ సాదిక్ అలీ, అనిత, నీర్మల రాములు, మల్లిగారి రాజు, మల్లిగారి మధు, కన్నారపు ఉపేందర్, జేరిపోతుల కుమార్, రాగల్ల ఉపేందర్ , ఉడుగుల సాగర్, గిరిమల్లె రాజు, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కోఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్, గజ్వేలి ప్రతాప్, తిప్పారపు విజయ్, బోట్ల శేఖర్, భిక్షపతి, సుద్దాల కుమారస్వామి, డాక్టర్ కృష్ణ, మేడ శ్రీనివాస్, సౌడ రమేష్, విజయ్, బూడిద గోపి, డాక్టర్ వంశీ, బొట్ల సుమతి, దామర మౌనిక, వార్డు కౌన్సిలర్లు, తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి: కొలన్ బాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):**

భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,నవ భారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని బొల్లారం డివిజన్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్ ,నభి ,రమేష్ ,,మైలారం యాదిగిరి కాలనీ వాసులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం తుదిశ్వాస వరకు పనిచేస్తా

**కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి**

**పటాన్ చెరు, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):**

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను బొల్లారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ కాలనీలోని నిరుపేద మహిళలకు ఆయన పేరు మీద చీరలను పంపిణీ చేశారు. అనంతరం బొల్లారం ఎస్సీ బస్తీ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆనంద్ కృష్ణారెడ్డి, స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలు, మతాలు వేరైనా మనమంతా ఒక్కటే అనే భావనతో కలిసి మెలిసి ఉండాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం ఈ క్షణం నుండి నా చివరి శ్వాస వరకు పేదల సంక్షేమం కోసమే పనిచేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, శ్రీకాంత్ చారి జనరల్ సెక్రటరీ అఖిల్ యోగి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్, అనిల్, ధనుంజయ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ ఆశయాల కోసం ముందుకు సాగాలి

**విద్యుత్ దళిత ఉద్యోగ సంఘం నేత యాదయ్య**

**మహేశ్వరం, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాల కోసం ముందుకు సాగాలని టీజీఎస్పీడీసీఎల్ దళిత ఉద్యోగ సంఘం నాయకుడు యాదయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గుల్లూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ ఒక్క దళితుల కోసమే కాదని యావత్ భారత్ దేశం సమగ్ర అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అట్టడుగు వర్గాల అభ్యున్నతి అంశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందకు సాగాలన్నారు.



డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దళిత నేత యాదయ్య

# గద్వాల జిల్లాలోఘనంగా డాక్టర్ అంబేద్కర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు







**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండలకేంద్రాలు, గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, నర్సింగ్‌రావులతో పాటు జిల్లా డీసిసి జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ బాసుహన్మంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, బీజేపీ పార్టీ నాయకులు డికె స్నిగ్ధారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్పూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.

కేటిదొడ్డి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కరుణాకర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా అయిజ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ అందరివాడు:

## ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### స్థలదాతను సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**



కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామానికి చెందిన గౌళ్ల లలితమ్మ నాగిరెడ్డి స్థలాన్ని అందించారు. మంగళవారం డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం అయన విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు స్థలదాత గౌళ్ల లలితమ్మ నాగిరెడ్డిని గద్వాల ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, సన్మానించారు. జ్ఞానానికి ప్రతీక, రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో తన స్వంత భూమిని త్యాగం చేసిన గౌళ్ల లలితమ్మ నిజమైన స్ఫూర్తిదాత అని, బాబాసాహెబ్ ఆశయాలను గౌరవిస్తూ, ఈ ప్రాంత ప్రజలకు ఆయన మార్గదర్శకత్వాన్ని గుర్తుచేసేలా విగ్రహ ప్రతిష్ఠకు సహకరించిన మీ దాతృత్వం మరువలేనిది. మీ పేరు ఈ విగ్రహంతో పాటు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది." అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా స్థలదాత గౌళ్ల లలితమ్మ నాగిరెడ్డి మాట్లాడుతూ సమాజానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడి విగ్రహం నా స్థలంలో కొలువుదీరడం నా అదృష్టం. ఇది నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను" అని దాత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.






# అన్ని వర్గాల అభ్యున్నతిని కాంక్షించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్

### మున్సిపాలిటీ చైర్మన్ అరుణ శ్రీనివాస్ వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి

### కొత్తకోట పట్టణ కేంద్రంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొత్తకోట, ఏప్రిల్ 14 ( ప్రభాత ఉదయం)**

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కొత్తకోట అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కొత్తకోట మున్సిపాలిటీ చైర్మన్ అరుణ శ్రీనివాస్ వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి కౌన్సిలర్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.పాలెం, కనిమెట్ట గ్రామాలలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలుభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు కనిమెట్ట గ్రామం, పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్కృతి కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు గ్రామ కమిటీ సభ్యులు నిర్వహించారు.జయంతి వేడుకల్లో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్‌పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని గద్వాల్ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు అన్నారు. డాక్టర్ బీ.అర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కేటిదొడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చేసిన సేవలు విశిష్టమైనవని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ పెద్ద వీరన్న గౌడ్, గ్రామ సెక్రెటరీ రాఘవేంద్ర, సీనియర్ నాయకులు యుగంధర్ గౌడ్, టీచర్ గోవిందు కొండయ్య డి వీరేష్, జంగిలప్ప, ఉల్లిగప్ప, చంద్రశేఖర్, వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సి డి సి చైర్మన్ ఎం చంద్రశేఖర్ రెడ్డి



డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటిన వారికి మెమెంటోళ్లు అందజేస్తున్న మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి

# రామకృష్ణాపురం గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ ఘనంగా జయంతి వేడుకలు

**కొత్తకోట, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బలుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాములు పాల్గొన్నారు.జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్ ,కబడ్డీ ,రన్నింగ్ పోటీలు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన వాళ్ళందరికీ ప్రైజెస్ అందజేశారు. క్రీడల పోటీలకు సహాయ సహకారాలు అందించిన వాళ్లందరికీ జై భీమ్ యూత్ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్,ఏప్రిల్14(ప్రభాత ఉదయం)**

భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి అన్నారు.మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కాటేదాన్ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోద పాండుయాదవ్ అధ్యక్షత వహించగా,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి,రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ గుప్తా,రంగారెడ్డి జిల్లా బీసీ మోర్చా కార్యదర్శి నెల్లుట్ల జగన్,బీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రావుల భాస్కర్,బీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మరాజు నరసింహ,డివిజన్ మాజీ అధ్యక్షులు అడికే జనార్దన్,మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ,రంగారెడ్డి జిల్లా నాయకులు సంతు గౌడ్,ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామారావు,ఎస్టీ మోర్చా అధ్యక్షులు గోపాల్ నాయక్,గునవంత్ రావు,దినకర్,రాంబాబు,మాజర్,కొమురన్న,యాదగిరి,బస్వరాజు,తదితర నాయకులు,కార్యకర్తలు,పార్టీ సీనియర్లు,పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి

## దేశానికి దిక్సూచిగా

# రాజ్యాంగాన్ని రూపొందించారు

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి


### రాజ్యాంగాన్ని రక్షించడానికి రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు

### ప్రపంచవ్యాప్తంగా అత్యధిక విగ్రహాలు ఉన్నది అంబేద్కర్ కే

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి , వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో చిన్నారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ...ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్ జయంతి ,ఏప్రిల్ 11 నమహాత్మా జ్యోతిబా పూలే జయంతి, ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి కాబట్టిఏప్రిల్ మాసం చాలా ప్రాముఖ్యత గల మాసం అని అన్నారు. అంబేద్కర్ అతి పేద దళిత కుటుంబంలో పుట్టి తన తండ్రి ప్రత్యేక శ్రద్ధ తో చదువులో ఉన్నతంగా రాణించి ఉత్తమ విద్యార్థిగా విద్యా బోధనలు పొందారని అన్నారు. అంబేద్కర్ కి చదువుపై ఉన్న శ్రద్ధను గ్రహించిన బరోడా రాజు తనకు ప్రత్యేక స్కాలర్ షిప్ ఇచ్చి విదేశాల్లో చదవడానికి సహకరించారని అన్నారు. అంబేద్కర్ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన మొదటి ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారని అన్నారు.అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా దేశానికి దిక్సూచిగా రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే చదువు అనే ఒక ఆయుధం వల్లనే ఉన్నతంగా ఎదుగుతారు కాబట్టి పిల్లలను ఉన్నతంగా చదివించాలని చెప్పారు. రాజ్యాంగాన్ని సవరణలు చేసి బలహీన వర్గాలకు అన్యాయం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించి రాహుల్ గాంధీ రాజ్యాంగం వల్లనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నమ్మి రాజ్యాంగాన్ని కాపాడాలని పోరాడుతున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బహుజన వర్గాలకు ఎనలేని కృషి చేశారని అంటరానితనం, అసమానతలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు, అంబేద్కర్ ఆశయ సాధకై మనమందరం ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,దళిత సంఘాల నాయకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# శిలాఫలకంపై ఎంపీ అరుణ పేరు చిన్న అక్షరాలతో రాయడంపై మండిపడ్డ బీజేపీ నాయకులు





విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డీకే స్నిగ్ధారెడ్డి

## విగ్రహదాతలను అగౌరవపరిచిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సొమ్ము ఒకరిది -సోకు మరొకరిది

## అంబేద్కర్ జయంతి రోజు కూడా రాజకీయాలు చేయడం హాస్యస్పదం...

## విగ్రహ దాతలను మరిచిన అధికార పార్టీ నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం కొండాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవ మహోత్సవ వేడుకల్లో బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె .స్నిగ్ధ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాహానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శిలాఫలకంపై విగ్రహదాత అయినటువంటి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు చిన్నగా లిఖించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారిని కేటిదొడ్డి పోలీసులు అడ్డుకోవడంతో నాయకులకు ,పోలీసులకు వాగ్వివాదం చోటు చేసుకుంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహావిష్కర కార్యక్రమం కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం అత్యంత విచారకరమని, ఇది "సొమ్ము ఒకరిది – సోకు మరొకరిది" అన్న వి దంగా ఉందని విమర్శించారు. అధికార పార్టీ నాయకులు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు అనివిగ్రహ ఏర్పాటు కోసం అప్పటి గద్వాల ఎమ్మెల్యే, ప్రస్తుత మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ తన వంతుగా ఆర్థిక సహాయం అందించిందని గుర్తు చేశారు. అంబేద్కర్ వేడుకలకు కనీసం దాతలను ఆహ్వానించకుండా, వారి పేర్లను ప్రస్తావించకుండా, శిలాఫలకంపై ఎంపీ డీకె అరుణ పేరు చిన్న అక్షరాలతో లిఖించడం, అధికార పార్టీ నాయకులు ఆ విగ్రహం తమ సొంత ఆస్తి అన్నట్లుగా వ్యవహరించడం దారుణం అని మండిపడారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా జరుపుకోవాల్సిన అంబేద్కర్ జయంతి రోజున రాజకీయాలు చేస్తు పబ్బం గడుపుకోవడం ఆయన ఆశయాలను అవమానించడమే అని ఆరోపించారు. విగ్రహ ఏర్పాటుకు చిల్లిగవ్వ ఇవ్వని నేతల పేర్లు శిలాఫలకంపై పెట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు.

గద్వాల నియోజకవర్గ అభివృద్ధి ముందుకు సాగుతున్న నాయకురాలు ఎంపీ డీకె అరుణను అగౌరవపరిచేలా అధికార పార్టీ నాయకులు వ్యవహరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీ దొడ్డి మండలాధ్యక్షుడు శ్రీపాదరెడ్డి, ఓబీసీ ప్రెసిడెంట్ ముంగిలి వీరేష్, ఉప సర్పంచ్ ఎల్ చిన్న భీమ్ రెడ్డి, నాయకులు, ఎర్ర భీమ్ రెడ్డి, అనిమిరెడ్డి, నాగిరెడ్డి, హంపిరెడ్డి, వాగుల ప్రతాప్ రెడ్డి, తిమ్మారెడ్డి, అనిమిరెడ్డి, ఎల్ మురళి, కే సుధాకర్ తిరుమలరెడ్డి, రాజు, రంగస్వామి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలి

## బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు సాదు ప్రతాప్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

డాక్టర్ బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ లో విజయ దుర్గ టిఫిన్ సెంటర్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి కేక్ కట్ చేసి అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆయన చూపిన మార్గం, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ఆయన చేసిన సేవలను స్మరించుకుంటు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ చంద్రరెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు రామాంజనేయులు, రాజు మన్నే, జిటి వెంకన్న, రామాంజనేయులు ఐబీమ్, బండి సుధ, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, గురవయ్య, కుటుంబ రావు, దల్లి నాయుడు, రాజేంద్ర, రాజశేఖరరెడ్డి, రాంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేయాలి



రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్ ప్రధానం చేస్తున్న డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి



ముత్యాల మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి ముత్యాల వీరారెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్

## గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు యాదవ్

## ముత్యాల మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలోగద్వాల రక్తదానంశిబిరం

## రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తోంది: డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి

**గద్వాల, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అంశాలు పొందుపరిచారని ఆయన ఆశయాల కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనిగద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు యాదవ్ అన్నారు. మంగళవారండాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్వర్గీయ ముత్యాల వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం ముత్యాల మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గద్వాల పట్టణం 32వ వార్డు చింతలపేటలో నిర్వహించిన రక్తదాన



రక్తదానం చేస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి

శిబిరంలోఅన్నారు.రక్తదానం ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతుందని, రక్తందానం చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీ యమని గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, డీసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది పాల్గొన్ని బ్లడ్ డొనేట్ చేశారు. రక్తదాన శిభిరాన్ని గద్వాల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, డీసిసి అధ్యక్షులతో పాటు కౌన్సిలర్లు ముత్యాల లక్ష్మీ, చంద్రశేఖర్, తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రక్తం లేక ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారని, సరైన సమయంలో రక్తం ఎక్కించగలిగితే ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో మొదటి గంటలో రక్తం ఇవ్వగలిగితే చాలావరకు ప్రాణా లను కాపాడవచ్చని పేర్కొన్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, రక్తాన్ని కృత్రిమంగా ఎవరూ తయారు చేయలేరని, మనుషుల నుంచి మనిషికి అవసర మయ్యే ఒక విశ్వజనీనత అని గుర్తు చేశారు.అమంతరం ముత్యాల మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో భవిష్యత్ లో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు సభ్యులు వీరా రెడ్డి తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకులు రవి రెడ్డి, ముత్యాల రవి, శ్రీనివాసులు, వీరారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



సన్మానించి రాజ్యాంగ పీఠకను అందజేస్తున్న డిసిపి, ఎమ్మెల్యే, ఇతరులు

# 99 సార్లు రక్తదానం చేసిన మల్లిగారి రాజు

## అభినందించి, సన్మానం చేసి, రాజ్యాంగ పీఠికను అందించిన ఎమ్మెల్యే, ఇతరులు

## లుకేమియా బాధితుల కోసం సంవత్సరంలో నాలుగు సార్లు రక్తదానం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం):**

జిల్లా కేంద్రానికి చెందిన దళిత నాయకులు, సీనియర్ అంబేద్కర్ వాది మల్లిగారి రాజు 1997 సంవత్సరంలో తన మామ రైలు ప్రమాదంలో రక్తం దొరకక మరణించారని, ఆ విషాద సంఘటన తో తన హృదయం చలించి అప్పటినుండి రక్తం దానం చేయడం మొదలు పెట్టి నేటికి 99 సార్లు రక్తదానం చేసినందుకు గాను, మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి , డిసిపి రాజా మహేంద్ర నాయక్, అదనపు కాలేక్టర్ , బెన్షలోమ్ ఏసిపి పండరి చేతన్ లు ఘనంగా సన్మానం చేసి, రాజ్యాంగ పీఠికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాజమౌళి, సుగుణాకర్ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# దళితులకే కాదు.. దేశంలో పుట్టిన ప్రతీ ఒక్కరికీ అంబేద్కర్ దేవుడే

## కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

అనేక కష్ట సుఖాలకు ఎదురొడ్డి నిలబడి, సమాజంలో చిత్కారాలు అవమానాలు ఎదుర్కొని తన లక్ష్యాన్నే గమ్యంగా మార్చుకుని అనేక ఉన్నత చదువులు చదువులు చదివి భారత దేశానికే రాజ్యాంగాన్ని రాసి శభాష్ అనిపించుకున్న డా.బి.ఆర్.అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుదాం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బాలానగర్ శోభనా సెంటర్ లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో శోభన బస్ స్టాప్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. అంబేద్కర్ కేవలం ఒక దళిత వర్గానికి మాత్రమే దేవుడు కాదని భారత దేశంలో పుట్టిన ప్రతీ వ్యక్తికీ ఆయన దేవుడేనని అభివర్ణించారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు రూ.50 వేలు విరాళాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు.



# డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)**

భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోనిలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి, అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, అంబెద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608